## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పులివెందుల రూరల్ : పట్టణంలోని పార్నపల్లె రోడ్డులోని కోతి సమాధి వద్ద ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించే మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ ఏఈ జగదీశ్వరరెడ్డి తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

### పులివెందుల అర్బన్ సీఐగా శంకర్‌రెడ్డి



పులివెందుల : స్థానిక అర్బన్ సీఐగా శంకర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అనంతపురం జిల్లా తాడిపత్రిలో పనిచేస్తూ బదిలీపై పులివెందులకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో అసాంఘీ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పట్టణ ప్రజలు కూడా ఏమైన సమస్యలు ఉన్నా వెంటనే మాదృష్టికి తీసుకరావాలన్నారు. చిన్ని, చిన్న విషయాలకు గొడవలకు పాల్పడకుండా పోలీసులను సంప్రదించాలన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో ఫ్యాక్షన్ జోలికి వెళ్లినా, ఘర్షణలకు దిగి నా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు.

### అక్షరాస్యతపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

చెన్నూరు : ప్రతి కుటుంబంలో అక్షరాస్యత కలిగిన వారు ఉంటే ఆ కుటుంబం ఎంతో వృద్ధి చెందుతుందని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీంబాషా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో రామనపల్లెలో నిర్వహిస్తున్న 7 రోజుల స్పెషల్ క్యాంపులో భాగంగా మంగళవారం ఆరవరోజు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మిదేవి వలంటీర్లతో కలిసి గ్రామంలో అక్షరాస్యతపై అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ప్రతి ఇంట్లో అక్షరాస్యత కలిగిన కుటుంబ సభ్యుల యొక్క వివరాలను సేకరించారు. నిరక్షరాస్యులుగా ఉన్న వారికి అక్షరాస్యత యొక్క ప్రయోజనాలను తెలియజేశారు. రామనపల్లెలో దాదాపు 3500 మంది జనాభా ఉందని అందులో 60 శాతం మంది అక్షరాస్యులుగా ఉన్నట్లు తెలిపారు. గ్రామ జనాభాలో 2527 మందికి ఓటు హక్కు ఉన్నట్లు తెలిపారు.

### మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

జమ్మలమడుగు : నగర పంచాయతీ అభివృద్ధికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.ప్రమోద్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని సచివాలయం, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించాలన్నారు. సోమవారం వచ్చె స్పందన ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని అంబవరం సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో పనులను వేగవంతం చేయించాలన్నారు.

### ప్రజాదర్బార్‌లో సమస్యల పరిష్కారం



ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యేకు సమస్యలను తెలుపుకుంటున్న ప్రజలు

ఎర్రగుంట్ల : నిడుజివ్వి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పరిష్కరించారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందుతున్నాయాలేదా అని విచారించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, కౌన్సిలర్ మహమ్మద్‌అలీ, మైనార్టీ నాయకుడు గిరిబాషాలు పాల్గొన్నారు.

**నేడు గడప గడపకు మన ప్రభుత్వం**

ఎర్రగుంట్ల పట్టణం 9వ వార్డులోని వీరభద్రరెడ్డి పాలిష్ మిషన్ నుంచి బుధవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

### 8న ప్రత్యేక విద్యుత్ అదాలత్

కడప కార్పొరేషన్ : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఈనెల 8వ తేదీ 'ప్రత్యేక విద్యుత్ అదాలత్' నిర్వహిస్తున్నట్లు కడప డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 11.30 గంటల నుంచి 1.30 గంటల వరకూ ఎర్రముక్కపల్లెలోని విద్యుత్ భవన్ కాన్ఫరెన్స్ హాలులో కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం(సీజీఆర్ఎఫ్) నిర్వహిస్తున్నామన్నారు. కడప డివిజన్ పరిధిలోని కడప, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, నందిమండలం, పెండ్లిమర్రి, వల్లూరు మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యల పై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు.

# ప్రజల శ్రేయస్సే వైఎస్సార్‌సీపీ ధ్యేయం



ప్రభుత్వ పథకాల బుక్‌లెట్లను ప్రజలకు అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ పాలన సాగిస్తోందని.. ఈ ప్రభుత్వంలో మంచి జరిగిందంటేనే ఓటు వేయండి అని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల గ్రామం, చిన్న కొండారెడ్డి కాలనీలలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌తోకలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు.

అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారన్నారు. ఇచ్చిన నవరత్నాల హామీలను 99.5 శాతం పూర్తిచేసి ప్రజలకు మరింత చేరువయ్యారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మీకుటుంబంలో మంచి జరిగిందంటేనే నాకు తోడుగా నిలవాలని ధైర్యంగా చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిఅని అలాంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం ఎంతో అదృష్టమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంటే చూసి ఓర్వలేక విమర్శలు చేస్తూ ప్రజలను నమ్మించాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయన్నారు. కానీ ప్రజలు వైఎస్ జగన్ వైపే ఉన్నారన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలు, అందిన లబ్ధికి సంబంధించిన బ్రోచర్‌ను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజా, సిద్ధయ్య, రవి, డేనియల్‌బాబు, ఉలిమెల్ల గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



పందిళ్లపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు

కమలాపురం : పేద, బడుగు, బలహీన అన్ని వర్గాల ప్రజలకు అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పందిళ్లపల్లెలో మహిళా నాయకురాళ్లు సుమలత, అనిత తదితరులతో కలసి ఆమె ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి తలుపు తట్టి వారికి ఈ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని పథకాలు ఏపీలో మాత్రమే అమలు అవుతున్నాయన్నారు. ఈ పథకాలన్నీ తిరిగి రావాలంటే జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. మీ కుటుంబానికి ప్రయోజనం కలిగి ఉంటేనే త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో శివకుమార్‌రెడ్డి, గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

## ఆశాడే పై అవగాహన



మాట్లాడుతున్న డెమో రమణమ్మ

సింహాద్రిపురం : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డెమో భారతి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశా వర్కరు ఆశా లాగిన్‌లో లాగిన్ కావాలన్నారు. తమ పరిధిలో ఉన్న గ్రామాలలో గర్భం దాల్చిన స్త్రీల వివరాలు నమోదు చేసుకుని వారు స్కానింగ్‌కు ఎక్కడికైనా వెళ్తున్నారా, అబార్షన్ చేయించుకుంటున్నారా, ఎక్కడ చెయించుకుంటున్నారు. వారి వివరాలు సేకరించాలన్నారు. అనంతరం డిప్యూటీ డెమో రమణమ్మ మాట్లాడుతూ గర్భిణీలు ఆసుపత్రులకు వెళ్లి స్కాన్ చేయించుకున్నప్పుడు వైద్యులను ఆడ, మగ, గురించి ఆడగ రాదన్నారు. అలా అడిగిన, చెప్పిన వారికి శిక్ష పడుతుందన్నారు. అలా చెప్పిన స్కాన్ సెంటర్ వారికి రూ.10 వేలు జరిమానా, మూడు ఏళ్ల జైలుశిక్ష విదిస్తారన్నారు. రెండవ సారి మళ్లి తప్పు చేస్తే వారికి రూ.50 వేలు జరిమానా, 5 ఎళ్ల శిక్ష పడుతుందన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ వృథాను అరికట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ

ఎర్రగుంట్ల : జిల్లాలో ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృథా కాకూడదని ఒక వేళ విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వహించి విద్యుత్‌ను వృథా చేసినట్లు నా దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ తెలిపారు. మంగళవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె, కమలాపురం మండలాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పలుమార్లు సూచనలు చేస్తున్నా పగటిపూట వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయన్నారు. రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అవసరమైన ప్రాంతాలలో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతుల విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. వ్యవసాయ పొలాలకు ఐ, లోటెన్షన్ విద్యుత్ ద్వారా విద్యుత్ కంచెను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాసులరెడ్డి, డీఈఈ కిరణ్, విద్యుత్ రెవెన్యూ అధికారి రాధమ్మ, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి



రామనపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని ప్రతి కుటుంబంలో మేలు జరిగి ఉంటనే మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మిలు ప్రజలను కోరారు. మంగళవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. రామనపల్లె గ్రామ పంచాయతీలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన ప్రజల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి వైఎస్సార్ సీపీకి ఓటేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి కమలాపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని ఆయనను మండల ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, మండల సచివాలయాల కన్వీనర్ ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మార్చి 9న లోక్ అదాలత్

కమలాపురం : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు నందు మార్చి 9న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మెజిస్ట్రేట్ లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్, క్రిమినల్, బ్యాంక్ కేసుల్లో రాజీ ధోరణిలో ఉన్న కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది కేసుల పరిష్కారం కొరకు తమ వంతు ప్రయత్నం చేయాలని మెజిస్ట్రేట్ తెలిపారు.

## ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి ధ్యేయం



ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని వృద్ధులను అభ్యర్థిస్తున్న మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అలిదెన, ఈర్లపల్లె గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటును వేసి గజన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఓటర్లకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గోవిందురెడ్డి, అలిదెన మాజీ సర్పంచు వాసుదేవరెడ్డి, రాజారెడ్డి, దేశాయ్‌రెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, గంగిరెడ్డి, ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### అతిథి అధ్యాపకులు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల టౌన్ : స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కళాశాలలో మౌఖిక పరీక్షతోపాటు డెమో నిర్వహించి త్రిసభ్య కమిటీ ఎంపిక ద్వారా నియామకాలు జరుగుతాయన్నారు. కంప్యూటర్ అప్లికేషన్, కంప్యూటర్ సైన్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు పీజీ డిగ్రీలో 55 శాతం, నెట్, సెట్, పీహెచ్‌డీ, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

### విభజన హామీలను విస్మరించిన కేంద్రం

జమ్మలమడుగు : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో విభజన హామీలను విస్మరించిందని డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు తులసీశ్వర యాదవ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 9 సంవత్సరాలు దాటినా విభజన హామీలను ఏమాత్రం నెరవేర్చలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్, వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాలని విభజన చట్టంలో ఉన్నా బీజేపీ ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు. హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చింతకొమ్మదిన్నె : మండలంలోని పబ్బాపురంలో మంగళవారం సీకేదిన్నె వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ హిదాయతుల్లా, సర్పంచులు గంగాధర్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, ఎంపీటీసీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీఎల్ఓలు బాధ్యతగా పనిచేయాలి

ఎర్రగుంట్ల : మండల వ్యాప్తంగా ఉన్న బూత్ లెవెల్ అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ తెలిపారు. మంగళవారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల అవకతవకలు, మార్పు చేర్పుల విషయంలో బీఎల్ఓలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ల ప్రకారం ఓటర్లను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమణారెడ్డి, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# జగనన్ననే సీఎం చేసుకుందాం



తిప్పరాజుపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ చంద్రారెడ్డి

పెండ్లిమర్రి : రాష్ట్రంలో ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలంటే మళ్లీ జగనన్ననే సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని కొత్తసంగటిపల్లె, పెండ్లిమర్రి, నందిమండలం గ్రామ పంచాయతీల్లో రెండు టీమ్‌లుగా ఏర్పడి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగారు. సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, సర్పంచ్ నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, కేశవరెడ్డి, నాగమల్లారెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, సాంబశివ, సమరశివుడు, లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శంకర్, సిద్దారెడ్డి, ఎరికల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, బాబు, గంగిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



ఆర్టీసి బస్టాండ్‌లో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ ప్రసాదు

పులివెందుల రూరల్ : వాహనాదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని టాఫ్రిక్ సీఐ సురేష్‌రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌లు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్‌లో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై వారు అవగాహన కల్పించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డ్రైవర్లు తప్పని సరిగా రోడ్డు నియమాలు తెలుసుకోవాలన్నారు. అతివేగంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడిపిన, అధిక లోడుతో వెళ్లిన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తప్పనిసరిగా దూర ప్రాంతాలకు వెళ్లే టప్పుడు హెల్మెట్, సీట్ బెల్టులు ధరించాలన్నారు. అలాగే వాహనాలకు సంబంధించిన రికార్డులు కలిగి ఉండాలన్నారు. అలాగే చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరించారు. ఆసుపత్రి, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్, రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు అతికించి వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసి డీఎం రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, మధుసుదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విధులలో అలసత్వం వద్దు



మాట్లాడుతున్న సీఐలు

పులివెందుల రూరల్ : రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మంగళవారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో రూరల్ సీఐ మద్దిలేటి, అర్బన్ సీఐ శంకరరెడ్డిలు రూట్ ఇన్‌చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులలో ఎవరు కూడా అలసత్వం వహించవద్దన్నారు. రెండునెలల్లో జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా ఫ్యాక్షన్ గ్రామాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా కౌన్సిలింగ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రశాంతంగా ఓటింగ్ జరిగే విధంగా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమలో ఎస్ఐ అరుణ్‌రెడ్డి, ఏఎస్ఐలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన

వేంపల్లె : అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో జగనన్న పాలన సాగుతోందని వేంపల్లె మండలం వైఎస్సార్ యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మానిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. ముఖ్యంగా అమ్మ ఒడి, విద్యా వసతి దీవెన, నాడు-నేడు పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. సీఎం జగన్ చేపట్టిన సంస్కరణలతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పిల్లలే అత్యధికంగా లబ్ధిపొందారని తెలిపారు. అలాగే మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం డ్వాక్రా రుణాలు, సున్నా వడ్డీ, ఆసరా, చేయూత, చేదోడు, తదితర సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడ్డాయన్నారు. అలాగే విద్య, వైద్య రంగాలలో అనేక మార్పులు తీసుకొచ్చి పేదవాడికి అండగా నిలిచాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎలాంటి అవినీతికి తావివ్వకుండా నేరుగా ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అందేలా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ తీసుకవచ్చారన్నారు.

వైఎస్సార్ పింఛన్ పథకం కింద రూ.3 వేలు ప్రతినెలా ఒకటో తేదీన ఇంటివద్దకే తెచ్చివ్వడం సుపరిపాలనకు నిదర్శనమన్నారు. ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్ర ప్రగతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ఆయన తెలిపారు.

## ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకుందాం



మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్షుడు

పులివెందుల రూరల్ : ఐకమత్యంతోనే ఫొటోగ్రాఫర్ అసోసియేషన్‌లోని సమస్యలను పరిష్కరించుకుందామని వైఎస్సార్ ఫొటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు అల్లాబకాష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని రింగ్‌రోడ్డు సమీపంలో ఉన్న రంగనాథస్వామి ఆలయ ఆవరణలో ఫొటో, వీడియో గ్రాఫర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్‌కు సంబంధించిన భవనంతోపాటు, అర్హులైన ఫొటో, వీడియో గ్రాఫర్లకు ఇళ్ల స్థలాలకు సంబంధించి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిల దృష్టికి తీసుకపోవడం జరిగిందన్నారు. ఇందుకు వారు కూడా సానుకూలంగా స్పందించారన్నారు. కలిసి కట్టుగా యూనియన్ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఎవరైన సభ్యత్వం తీసుకోని వారు ఉంటే వెంటనే తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చెన్నూరు : ఆయా శాఖల అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం అధికారుల బాధ్యత అని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే అధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. జాతీయ రహదారిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. బుడ్డాయపల్లె, బయనపల్లెలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ పాఠశాలలను పూర్తిచేయాలన్నారు. కొండపేటలో ప్రభుత్వ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అలాగే ఆరోగ్య ఉపకేంద్రానికి కరెంటులేదని సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ సక్రమంగా బియ్యం పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. చెన్నూరు రెండవ వార్డులో కరెంటు స్తంభాలు నాటారే గాని వాటికి విద్యుత్ తీగల కనెక్షన్ ఇవ్వలేదని ఎంపీటీసీ సాదిక్ అలీ తెలిపారు. కనపర్తిలో చేపడుతున్న జగనన్న గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో తాగునీటి కొరత లేకుండా చూడాలన్నారు. సమావేశంలో వచ్చిన ప్రతి అంశం వచ్చే సమావేశానికల్లా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్ఆర్ (చిన్న), సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, చెన్నూరు సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, ముమ్మడి సుదర్శన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ వారిష్, ఎంపీటీసీలు, నిరంజన్‌రెడ్డి, నాగిరెడ్డి, సాదిక్ అలీ, అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, ఈవోపీఆర్డీ సురేష్‌బాబు, డాక్టర్ చెన్నారెడ్డి, ఏపీఎం గంగాధర్, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.